క్లుప్తంగా

ఎండ తీవ్రతకు జాగ్రత్తలు తీసుకోండి



ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: వాతావరణంలో మార్పులు, తీవ్ర ఉష్ణోగ్రత నేపథ్యంలో ఉపాధి వేతనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మబగాం గ్రామంలో పనులు చేస్తున్న వేతనదారులతో ఆయన సోమవారం మాట్లాడారు. ఉదయం, సాయంత్రం సమయంలో లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తున్నట్లు ఫీల్డ్అసిస్టెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఉపాధి ఏపీవో రమణతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. వేసవి భృతితో పాటు పూర్తిస్థాయి వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కూచిపూడిలో అన్విత ప్రతిభ



కూచిపూడి నృత్యంలో అలరిస్తున్న అన్విత

బూర్జ: మండలంలోని కాశపర్తి గ్రామానికి చెందిన న బగాది అన్విత కూచి పూడి నృత్యంలో ప్రతిభ చాటింది. విజయవాడకు చెందిన ఇంటర్నేషనల్ కార్నటిక్ మ్యుజిషియన్ డ్యాన్సర్స్ అసోసియేషన్ (ఐసీఎంఏ) అంతర్జాతీ యస్థాయిలో ఆన్లైన్లో ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్యంలో అన్విత రెండో స్థానంలో నిలిచింది. జూనియర్ విభాగంలో 13 సంవత్సరాలులోపు చిన్నారుల కు ఈ పోటీలు నిర్వహించారు. అన్విత 5వ తరగతి చదువుతుంది. అన్వితను తల్లిదండ్రు లు నాయుడు, సృజన (సాఫ్ట్వేర్ ఇంజినీర్లు), బంధువులు అభినందించారు. భవిష్యత్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతి



విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

నరసన్నపేట: ప్రభుత్వ స్కూళ్లలో పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం తరపున సోమవారం సత్కరించారు. మండలంలోని ఉర్లాం ఉన్నత పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో మార్కులు పొందిన విద్యార్థులు బి.సుధాకర్, వై.హారిక, సీహెచ్ జ్యోత్స్నలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి అందించారు. సర్పంచ్ నర్సింహమూర్తి, హెచ్ఎం హర్షవర్ధన్శర్మ, వైఎస్సార్సీపీ నాయకుడు బార్ల వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం



విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేస్తున్న సంతోష్

సారవకోట: మండలంలోని కోదడ్డపనస గ్రామంలో గల స్వయంభూ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విశాఖపట్నంకు చెందిన సంతోష్ కుమార్ సోమవారం రూ.50 వేల విరాళం అందజేశారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా స్వామివారిని దర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస/రూరల్: 132/33 కేవీ చిలకపాలెం నుంచి వచ్చే సప్లయ్కు మరమ్మతుల కారణంగా ఆమదాలవలస సెక్షన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ ఎస్. భయ్యానాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమదాలవలసలో 33/11 కేవీ సబ్-స్టేషన్, ఆమదాలవలస పరిధిలో గల 11 కేవీ టౌన్- 1, 11 కేవీ టౌన్ -2, ఆమదాలవలస రూరల్ ఫీడర్ నుంచి ఫీడ్ అవుతున్న ప్రాంతాలకు విద్యుత్ సప్లయ్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1 నుంచి నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

పొందూరు మండలంలో..

పొందూరు: మండలంలోని పొందూరు, లోలుగు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎలక్ట్రికల్ ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. కింతలి, తాడివలస సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.



పొందూరు: కింతలి పీఎల్ఎన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జేవీకే కిట్లను అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట జెడ్పీ హైస్కూల్ (బోర్డు) లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: పాతటప్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విద్యార్థులకు ‘జగనన్న విద్యాకానుక’

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ సోమవారం అట్టహాసంగా జరిగింది. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు కిట్లు అందజేశారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, ప్రతీ పేద విద్యార్థికీ కార్పొరేట్ విద్యనందించాలన్న దృఢ సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, ఇప్పటికే మనబడి నాడు-నేడు పథకం కింద పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ఏటా జేవీకే పథకం కింద విద్యార్థులకు ఓ స్కూల్ బ్యాగు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మూడు జతల యూనిఫాం, బూట్లు, రెండు జతల సాక్సులు అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులంతా ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. -సాక్షి నెట్వర్క్



బూర్జ: పాలవలస జెడ్పీ హైస్కూల్లో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు



ఎల్.ఎన్.పేట: కవిటి పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ కుమారి



సారవకోట జెడ్పీ హైస్కూల్లో కిట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



హిరమండలం జెడ్పీ హైస్కూల్లో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తూలుగు మేనక, అధికారులు



ఆమదాలవలస రూరల్: వంజంగి జెడ్పీ హెచ్ఎస్లో కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు



జలుమూరు: లింగాలవలసలో కిట్లు పంపిణీ చేస్తున్న వ్యవసాయ మండలి చైర్మన్ బుక్కా లక్ష్మణరావు



కొత్తూరు: గులివిందలపేట పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



పోలాకి: మబగాం జెడ్పీహెచ్ స్కూల్లో కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నడగాం ఎంపీయూపీ స్కూల్లో కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



సరుబుజ్జిలి: రావివలస ప్రాథమిక పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వందాన కృష్ణ

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస రూరల్: ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో సిరిసింపేట, మర్రికొత్తవలస గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరిస్తూ, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని గురించి తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో జగనన్న గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఆదరించాలని కోరారు. దొంగ మ్యానిఫెస్టో పట్టుకుని ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు వస్తారని, వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, మానుకొండ వెంకటరమణ, సర్పంచ్ సోమరాజు తేజేశ్వరరావు, మానుకొండ రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏవో మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఏపీఎం పైడి కూర్మారావు, ఏపీఓ లక్ష్మీనరసమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో జవాబుదారీతనం పెంచాం..

జలుమూరు: ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందించి, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అమలుచేసి, ప్రజల్లో జవాబుదారీతనం పెంచిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని నరసన్నపేట



ఆమదాలవలస రూరల్: సిరిసింపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



జలుమూరు: పంగవానిపేటలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. చల్లవానిపేట పంచాయతీ పరిధి పంగవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలను విరించారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందిస్తున్నామన్నారు. గతంలో 14 ఎళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు.. పేద ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పేదల చదువుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారికి కార్పొరేట్ విద్య అందించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడేందుకు చక్కని ప్రణాళికలు అమలు జరుగుతున్నాయన్నారు. పేదలకు పెద్ద ఎత్తున ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలతో అధికారం పొందేందుకు ఆరాటపడుతున్నారన్నారు. వీటిని ప్రజలు అంతా గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి గుణపాఠం చెబుతారన్నారు. పంగిపేటలో సీసీ రోడ్లు, ఇంటింటికీ కుళాయిలు, ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను పలువురు కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. వైఎస్సార్సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పాగోటి రాజప్పల నాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, ఎంపీటీసీ పొన్నాన భారతి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, పైడి విఠలరావు, బుక్కా లక్ష్మణరావు, దామ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అందజేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. వసప, వసప కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను తెలిపే పత్రాలను ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మంజూరు చేయాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తే తప్ప.. సంక్షేమ పథకాలను మంజూరయ్యేవన్నారు. జగనన్న పాలనలో గ్రామ సచివాలయం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ వి.ఆపీస్, రామ్మూర్తి పంతులు, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యుడు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజదాస్, గండివలస ఆనందరావు, ఎద్దు సంతోష్, కామక త్రినాథరావు, వనుము లక్ష్మీనారాయణ, రాజులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: వసపలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

గ్రామాల్లో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు

- అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన
- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో దూసి పంచాయతీ పరిధిలో గల నెల్లిమెట్ట గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటింటికీ తాగునీటి కుళాయిలను సోమవారం ప్రారంభించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఆర్థిక, సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దకే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, సర్పంచ్ చిగురుపల్లి దశరథ, వైస్ సర్పంచ్ కంచరాన రమణమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు తిర్లంగి శ్రీనివాసరావు, తమ్మినేని మురళీకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ కె.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీప్రసన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

నాలుగేళ్లలో సంక్షేమ విప్లవం

- కేక్ కట్ చేసిన పాతటప్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: సీఎంగా వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రమాణం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని వసప గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంగా జగన్ ప్రమాణం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం వచ్చిందన్నారు. పేదరికమే ప్రమాణికంగా తీసుకుని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, లోతుగెడ్డ తిరుపతిరావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

రైతు సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

రైతు సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. వసప గ్రామంలో రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం వరి విత్తనాలను రాయితీపై అందజేస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పలు రకాల రాయితీలను వివరించారు. వ్యవసాయ శాఖ ఏడీ రాజగోపాలరావు, ఏఓ శ్రీనివాసరావు, సర్పంచ్ వి.ఆపీస్, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత కలమటకు లేదు

హిరమండలం: పాతటపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణకు లేదని హిరమండలం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.వి.సురేష్ అన్నారు. మండలంలోని ఎగువరుగడలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్సీపీలో ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ ఫిరాయించిన కలమట.. గత టీడీపీ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు ప్రజలందరికీ తెలుసన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రతీ గ్రామంలోనూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. హిరమండలం మండలంలో సుమారుగా రూ.850 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే రెడ్డి శాంతికే దక్కుతుందన్నారు. మండలంలోని ఎగువరుగడ గ్రామంలో తాగునీటి సమస్యకు శ్వాశ్వత పరిష్కారం చూపిస్తూ.. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు జేజేఎం పథకం ద్వారా సుమారు రూ.8.50 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తారన్నారు. సచివాలయ కన్వీనర్ తాతా మురళి, పార్టీ నాయకులు ఆర్.చిట్టిబాబు, వి.బాలరాజు, రాజారావు, రెయ్యన్న, కుర్మారావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

ఘనంగా రామాలయం ప్రతిష్ట

నరసన్నపేట: స్థానిక రాజీవ్నగర్-పురుషోత్తం నగర్ కాలనీలో రామాలయ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలను సత్యవరాగ్రహారానికి చెందిన రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్సీపీ నాయకులు రాజాపు అప్పన్న, పతివాడ గిరీశ్వరరావు,బొబ్బాది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు



కుంకుమార్చనల్లో పాల్గొన్న మహిళలు

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామంలో గల చెవిటమ్మ తల్లి అమ్మవారికి సోమవారం భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు. ఆదివారం నుంచి జరుగుతున్న అమ్మవారి పండుగల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో మహిళలతో పురోహితుడు శేషాచల శాస్త్రి కుంకుమార్చనలు చేయించారు.

తాగునీటికి అవస్థలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాలకు నాలుగు రోజులుగా తాగునీరు సరఫరా జరగటం లేదు. లక్ష్మీనర్సుపేట గ్రామంలో ఉన్న మెగా రక్షిత తాగునీటి పథకం నుంచి మండలంలోని 36 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. ఈ నెల 9వ తేదీ నుంచి తురకపేట సెంటర్, శ్యామలాపురం, మల్లికార్జునపురం, తురకపేట తదితర గ్రామాలకు తాగునీరు సరఫరా కావటం లేదని ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. తాగునీటికి ఆనేక ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి తాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

కొత్తూరు: మండలంలోని కల్లెమ్మ గ్రామానికి చెందిన ఎద్దు సందరనారాయణ వరహాలమ్మ చారటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఎద్దు గోపాలదాసు మాస్టార్ తన ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన ఆసర సురేష్ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం సోమవారం అందజేశారు. గ్రామ సర్పంచ్ కె.వెంకటరావు రూ.3 వేలు ఆర్థికసాయం చేశారు. ఆడపిల్ల చదువుకు అయిన ఖర్చును తాను పెడతానని మాజీ సర్పంచ్ మాధవరావు హామీ ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సరుబుజ్జిలి: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలోని పెద్దపాలెం గ్రామంలో పల్లె బాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేశామన్నారు. మహిళల పేరిట ఆసరా, చేయూత, జగనన్న కాలనీలు మంజూరు చేశామన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు కె.వి.జి.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లావేటి అనిల్కుమార్, మండల సచివాలయ కన్వినర్ల కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, శ్రీకాకుళం బీసీ సెల్ అధ్యక్షుడు ఎం.రమణ, ఎస్సీ సెల్ డైరెక్టర్ యడ్ల ఈశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ కె.చంద్రశేఖర్, సర్పంచ్ సద్దరి గురువులునాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న చిరంజీవినాగ్